# పడాల చారిటబుల్ ట్రస్ట్
## కాకినాడ.
## జిల్లా స్థాయి సద్గురు పురస్కారం : 2016-17

మన అందరికీ తెలుసు – గురువులలో సద్గురువులు వేరయా అని
గరువు – పుస్తకంలో పాఠాలు నేర్పించేవాడు
సద్గురువు – పుస్తకంలో పాఠాలతోపాటు జీవితంలో పాఠాలు నేర్పించేవాడు.

అటువంటి సద్గురువులను గుర్తించి, మాకు తోచిన రీతిలో సత్కరించి వారిని ప్రోత్సహించే ఒక చిరు ప్రయత్నమే ఈ సద్గురు పురస్కారం.

ఇందులో భాగంగా, ఎటువంటి అవార్డులకు నోచుకోకుండా, ఎటువంటి గుర్తింపును ఆశించకుండా తరగతి గదినే ఒక దేవాలయంగా భావిస్తూ పిల్లలే తన లోకంగా శ్రమిస్తూ, మానవతా ప్రపంచానికి దగ్గరగా, పత్రికా ప్రపంచానికి దూరంగా ఉంటున్న మహానుభావులను గుర్తించి, జిల్లా స్థాయిలో సన్మానించాలన్నదే మా తాపత్రయం.

సద్గురువులను ఈ మాత్రం గౌరవించడం కనీస విధి అని భావించి ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది.

### సూచనలు :

- తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 5 తరగతులు బోధిస్తున్న (ప్రాథమిక/ ప్రాథమికోన్నత) ఉపాధ్యాయులకు మాత్రమే ఈ పురస్కారం.
- పురస్కారం కొరకు ఉపాధ్యాయులను ప్రతిపాదిస్తున్న వ్యక్తి ఉపాధ్యాయుడే అయిఉండనవసరం లేదు. ఎం.ఇ.ఓ., సి.ఆర్.పి., తల్లితండ్రులు, ఎన్.జి.ఓ., ప్రతినిధులు లేదా మరెవరైనా ప్రతిపాదించవచ్చు.
- ప్రతిపాదనా పత్రాలు ఎమ్.ఇ.ఒ. ఆఫీసు, సి.ఆర్.పి., మరియు యూనియన్ లీడర్సు దగ్గర లభించును.
- ప్రతిపాదనా పత్రాలు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని / జెరాక్స్ తీసుకొని కూడా వాడవచ్చు. ఉపాధ్యాయుని సహకారముతో ఈ పత్రములోని వివరాలను ప్రతిపాదకులు నింపాలి. సంస్థ ప్రతినిధి పాఠశాలకు వచ్చినచో ఉపాధ్యాయుడు ప్రతిపాదిత అంశాలను వివరించి సహకరించాలి.
- ప్రతిపాదనలు 2016 అక్టోబర్ 15వ తేదీ నుండి నవంబరు 15వ తేదీలోపు పోస్టుద్వారా గాని, ఇమెయిల్ ద్వారా గాని పంపించాలి.
- పురస్కార ప్రధానోత్సవం ఫిబ్రవరి నెలలో జరుగుతుంది.



**వివరాలకు : పడాల చారిటబుల్ ట్రస్టు**, 1-344, రాజీవ్ నగర్ – 2, రాయుడుపాలెం, కాకినాడ-5,
ఫోన్ : 7793930979. 0884-2306949,
email : sadgurupct@gmail.com,
web : http://padalacharitabletrust.org/project-sadguru/